పట్నంలో క్రికెట్ స్టేడియాన్ని నిర్మిస్తాం

సమావేశంలో మాట్లాడుతున్న హెచ్‌సీఏ అధ్యక్షుడు జగన్మోహన్‌రావు

ఇబ్రహీంపట్నంరూరల్, అక్టోబర్ 24 : క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో త్వరలో ఇబ్రహీంపట్నంలో ప్రభుత్వ సహకారంతో క్రికెట్ స్టేడియాన్ని నిర్మించనున్నట్లు హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు అర్షనపల్లి జగన్మోహన్‌రావు తెలిపారు. మంగళవారం దండుమైలారం గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. తల్లిదండ్రులు దయ దండుమైలారం గ్రామ ప్రజల దీవెనలు, ముఖ్యమంత్రి కేసీఆర్ ఆశీర్వాదంతో హెచ్‌సీఏ అసోసియేషన్ అధ్యక్షుడిగా ఎన్నికైనందుకు ఎంతో సంతోషంగా ఉందన్నారు. క్రికెట్ అసోసియేట్ ఆధ్వర్యంలో కావాల్సిన అన్ని సదుపాయాలను ఎమ్మెల్యే సహకారంతో ఏర్పాటు చేస్తానన్నారు. త్వరలో రాచకొండ క్రికెట్‌కప్ పేరిట టోర్నమెంట్‌నిర్వహించనున్నట్లు తెలిపారు. అంతకుముందు క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడిగా ఎన్నికైన జగన్మోహన్‌రావుకు సోమవారం దండుమైలారంలో ఘనస్వాగతం పలికారు. కార్యక్రమంలో సహకార సంఘం చైర్మన్ వెంకట్‌రెడ్డి, బీఆర్ఎస్ జిల్లా నాయకులు జంగయ్య పాల్గొన్నారు

ఆరుట్లలో పోలీస్ కవాత్

మంచాల, అక్టోబర్ 24: మంచాల మండలం ఆరుట్లలో మంగళవారం సాయంత్రం రాచకొండ పోలీసుల ఆధ్వర్యంలో పోలీస్ కవాతు నిర్వహించారు. అసెంబ్లీ ఎన్నికల కోడ్ ఉన్నందున మంచాల, ఆరుట్ల గ్రామాల్లోని వీధుల్లో సాయంత్రం పోలీస్ కవాతు నిర్వహించారు. మహేశ్వరం డీసీపీ సీహెచ్ శ్రీనివాస్, ఇబ్రహీంపట్నం ఏసీపీ శ్రీనివాస్ రావు, మంచాల సీఐ కాశీవిశ్వనాథ్, సీఐలు, ఎస్ఐలు పాల్గొన్నారు. ప్రజలు ఎలాంటి ప్రలోభాలకు గురి కావద్దని, పోలీసులు అండగా ఉంటారనే సమాచారం ఇవ్వడం కోసమే కవాతు నిర్వహించినట్లు చెప్పారు.

విజేతలకు బహుమతులు అందజేత

యాచారం, అక్టోబర్24: మండలంలోని తక్కళ్లపల్లి గ్రామంలో నిర్వహించిన టీపీఎల్-2 క్రికెట్ టోర్నమెంట్‌లో విజేతలకు సోమవారం బహుమతులను అందజేశారు. మొదటి బహుమతి రూ.6 వేలు, రెండో బహుమతి రూ.4 వేల నగదుతో పాటు ట్రోఫీలను మార్కెట్ కమిటీ డైరెక్టర్ తలారి మల్లేశ్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ఎంతో కృషి చేస్తున్నదన్నారు. క్రీడాకారులు గ్రామీణ స్థాయి నుంచి మండల, జిల్లా, రాష్ట్ర స్థాయికి ఎదగాలన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
WANTED
★ రామకృష్ణ గ్రూప్ (TS & AP No. 1) Hyd., VJA. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల సేవకు ఇంటి/వంట పని, బేబీకేర్ కొరకు వర్కర్లు (M/F) కావలెను. భో+వ+జీతం: 15-21 వేలు. ఏజెంట్లకు కమీషన్: 5,000/-. Ph: 9281452833, 6281208600.
NT-320535
గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదాతలు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

ముగిసిన శరన్నవరాత్రి ఉత్సవాలు

- ఘనంగా అమ్మవారి శోభాయాత్ర
- ఆనందోత్సాహాల నడుమ దసరా
- జమ్మిచెట్టుకు ప్రత్యేక పూజలు

కడ్తాల్ :మండల కేంద్రంలో దుర్గామాత విగ్రహ నిమజ్జనంలో కళాకారుల నృత్యాలు

కడ్తాల్, అక్టోబర్ 24ః మండల పరిధిలోని మైసిగండి గ్రామంలో గల రామాలయ, శివాలయాల్లో వెలసిన అన్నపూర్ణేశ్వరీదేవి అమ్మవారి దసరా శరన్నవరాత్రి మహోత్సవాలు ముగిశాయి. ఆలయంలో హోమాలు, పూర్ణాహుతి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. శరన్నవరాత్రుల చివరి రోజు అమ్మవారిని భక్తులు అధికసంఖ్యలో దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ ఆర్పీ జ్యోతి, ఈవో స్నేహలత, ఆలయ ట్రస్టు చైర్మన్ శిరోలీపంతూనాయక్, నాయకులు భాస్కర్‌నాయక్, అరుణ్‌కుమార్, రాఘవేందర్, అర్చక సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా దుర్గామాత విగ్రహ నిమజ్జనోత్సవం

కడ్తాల్ మండల కేంద్రంలో దేవీశరన్నవరాత్రుల సందర్భంగా హనుమాన్ యువజన సంఘం ఆధ్వర్యంలో పాలశీతలీకరణ కేంద్రం ఆవరణలో ప్రతిష్ఠించిన దుర్గామాత విగ్రహాన్ని నిమజ్జనం చేశారు. సోమవారం చివరి రోజు అమ్మవారు రాజరాజేశ్వరీదేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. చీరను వేలం పాటలో గ్రామానికి చెందిన బాచిరెడ్డి అశోక్‌రెడ్డి రూ.50 వేలకు దక్కించుకున్నాడు. అనంతరం అమ్మ వారిని మండల కేంద్రంలోని ప్రధానవీధులగుండా ఊరేగించి, స్థానిక గుర్లకుంట చెరువులో నిమజ్జనం చేశారు. ఊరేగింపులో కళాకారుల నృత్యాలు విశేషంగా ఆకట్టుకున్నాయి.

మైసమ్మతల్లి ఆలయంలో పూజలు

జిల్లాలోనే ప్రసిద్ధిగాంచిన మైసిగండి మైసమ్మతల్లి ఆలయంలో విజయదశమి పండుగ సందర్భంగా అమ్మ వారికి భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మైసిగండి గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ ఆయిళ్ల శ్రీనివాస్‌గౌడ్ కుటుంబ సభ్యులు అమ్మ వారికి క్షీరాభిషేకం నిర్వహించడం ఆనవాయితీగా వస్తున్నది. మైసమ్మతల్లికి ఆయన నూతన వస్త్రాలు సమర్పించారు. మైసమ్మ ఆలయాన్ని విద్యుత్ దీపాలతో అలంకరించారు. కార్యక్రమంలో ఆల య వ్యవస్థాపక ధర్మకర్త శిరోలీపంతూనాయక్, ఈవో స్నేహలత, నిర్వాహకులు భాస్కర్‌నాయక్, అరుణ్‌నాయక్, ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

యాచారం : మండలంలో విజయదశమి వేడుకలను సోమవారం ఘనంగా జరుపుకొన్నారు. హిందూ సంప్రదాయబద్ధంగా పిండివంటలు చేసుకుని, విందు, వినోదాలతో దసరా పండుగను తెగ ఎంజాయ్ చేశారు. ప్రజాప్రతినిధులు, పిల్లలు, పెద్దలు సాయంత్రం నూతన వస్త్రాలు ధరించి పాలపిట్ట దర్శనం కోసం గ్రామస్తులంతా ఊరేగింపుగా వెళ్లారు. జమ్మిచెట్టు వద్ద పురోహితుల సమక్షంలో పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామాల్లో ఆంజనేయస్వామి, బొడ్రాయి, గ్రామ దేవతలు, ఇతర దేవాలయాల్లో శమి పూజలు నిర్వహించారు. యాచారంలో రావణ దహణ కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. నందివనపర్తిలోని జ్ఞాన సరస్వతీ ఆలయంలో అమ్మ వారు రాజరాజేశ్వరీ దేవిగా దర్శనమిచ్చారు. భక్తులు అధిక సంఖ్యలో దర్శించుకున్నారు. ఒకరికొకరు దసరా శుభాకాంక్షలు తెలుపుకొంటూ ఆలింగనం చేసుకున్నారు.

ఆమనగల్లులో దసరా వేడుకల్లో జనసందోహం

ఆమనగల్లు : విజయానికి ప్రతీక అయిన విజయ దశమి వేడుకలు ఆమనగల్లు మండలంలోని అన్ని గ్రామాల్లో ప్రజలు ఆనందోత్సవాల మధ్య జరుపుకున్నారు. మున్సిపాలిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన దస రా వేడుకల్లో ప్రజా ప్రతినిధులు పాల్గొని పూజలు చేశారు. పట్టణంలో గాంధీ చౌక్ వద్ద శమి పూజ, ఆయుధ పూజలు ఘనంగా నిర్వహించారు. అనంతరం బేతాళుడు, దుర్గాదేవి అమ్మవారి ఉత్సవ విగ్రహాలను ఊరేగింపుగా ప్రభుత్వ జూనియర్ కళాశాల స్థలం వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం రావణదహణం చేశారు.

తలకొండపల్లి : విజయదశమి పండుగను మండల ప్రజలు ఘనంగా జరుపుకొన్నారు. దుర్గామాత అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. జమ్మి చెట్టుకు ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు.

పెద్దఅంబర్‌పేట : మున్సిపాలిటీలోని కాలనీల్లో రావణ దహన కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ప్రతి వీధిలోనూ శమీ పూజలు చేశారు. అంతా కలిసి దసరా వేడుకలు నిర్వహించారు. ఆలయాల్లో ప్రత్యేక అలంకరణలు చేసి ఆకట్టుకున్నారు. ఊరేగింపుగా వెళ్లి శమీ పూజలు చేసి.. ఒకరికొకరు పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

ఎమ్మెల్యేను కలిసిన బీఆర్ఎస్ శ్రేణులు

ఇబ్రహీంపట్నంరూరల్ : నియోజకవర్గంలోని ఇబ్రహీంపట్నం, మంచాల, యాచారం, అబ్దుల్లాపూర్‌మెట్ మండలాలతో పాటు ఇబ్రహీంపట్నం, తుర్కయాంజాల్, ఆదిబట్ల, పెద్దఅంబర్‌పేట మున్సిపాలిటీలకు చెందిన బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డిని మంగళవారం కలిశారు. ఎలిమినేడులోని ఆయన వ్యవసాయక్షేత్రంలో కలిసి దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు. దుర్గామాత అమ్మవారి కరుణ కటాక్షాలతో మరోసారి అధిక మెజార్టీతో గెలిచి రావాలని ఆకాంక్షించారు.

అధిక మెజార్టీతో గెలిపించాలి

ఇబ్రహీంపట్నంరూరల్, అక్టోబర్ 24 :ఉమ్మడి పాలనలో వెనుకబాటు తనానికి గురైన ఇబ్రహీంపట్నం నియోజకవర్గం బీఆర్ఎస్ పాలనలో ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి ప్రత్యేక చొరువతో అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందని ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు ఏనుగు భరత్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని తుర్కగూడ గ్రామంలో మంగళవారం బీఆర్ఎస్ మ్యానిఫెస్టోతో గ్రామంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఇబ్రహీంపట్నం మరింత అభివృద్ధి కోసం ఎమ్మెల్యే కిషన్‌రెడ్డిని అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ఏనుగు బుచ్చిరెడ్డి, మంద సురేశ్, కుమార్, నరేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

గెలుపు కోసం కృషి చేయాలి

ఆదిబట్ల : ఎమ్మెల్యే అభ్యర్థి మంచిరెడ్డి కిషన్‌రెడ్డి గెలుపు కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని బీఆర్ఎస్ ఆదిబట్ల మున్సిపల్ అధ్యక్షుడు కొప్పు జంగయ్య అన్నారు. దసరా పండుగ రోజున ఆదిబట్ల మున్సిపల్ పరిధిలోని మంగల్‌పల్లి 134, 135 బూతులలో ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అభివృద్ధి కోసం కృషి చేస్తున్న మంచిరెడ్డి కిషన్‌రెడ్డికి రాబోయో ఎన్నికల్లో ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఎన్నికల ముందు మాయమాటలు చెప్పే కాంగ్రెస్, బీజేపీల మాటలు నమ్మవద్దని అన్నారు. కార్యక్రమంలో గూడూరు వెంకటేశ్, కౌన్సిర్లు కొప్పు క్రిష్ణం రాజు, నారని మానిక, మహమ్మాయి ఆలయ కమిటీ చైర్మన్ నర్సింహగౌడ్ పాల్గొన్నారు.

ఇబ్రహీంపట్నం రూరల్ :తుర్కగూడలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

మంగల్‌పల్లి గ్రామంలో ఎన్నికల ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

ఓటు ప్రాముఖ్యతపై అవగాహన సదస్సు

ఓటు హక్కుపై అవగాహన కల్పిస్తున్న సంఘం సభ్యులు

మాడ్గుల, అక్టోబర్ 24 :మండలంలోని తెలంగాణ బ్లాక్ వాయిస్ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం మాడ్గుల గ్రామంలో ఓటు ప్రాముఖ్యతపై ప్రజలకు అవగాహన కల్పించారు. అంతకుముందు అంబేద్కర్, జ్యోతిబాపూలే విగ్రహాలకు పూలమాలేసి నివాళులర్పించారు. అక్కడి నుంచి బైక్ ర్యాలీ నిర్వహించారు. సంఘం నాయకులు మాట్లాడుతూ ఓటును ప్రజలు డబ్బుకు అమ్ముకోవద్దన్నారు. సరైన నాయకుడిని ఎన్నుకోవాలన్నారు. కార్యక్రమంలోని తెలంగాణ బ్లాక్ వాయిస్ అధ్యక్షుడు గోవింద్ శ్రీధర్, గాయకుడు గోరేటి రమేశ్, సంఘం నాయకులు కిరణ్ కుమార్, వరుణ్, రాములు, శీలం ముత్యాలు, టీచర్ లక్ష్మయ్య, చిన్ని కృష్ణ, జడల అంజయ్య, రవి, యాదగిరి, వెంకట్, జగదీశ్, రమేశ్, శివరాజ్, రోహిత్, వంశీ, అరుణ్, కిరణ్, శ్రీకాంత్, సుశాంత్, మురారి పాల్గొన్నారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
Telangana Today
FOR LOCAL TO GLOBAL NEWS
పుట్టినరోజు, పదవీ విరమణ, వార్షికోత్సవ శుభాకాంక్షలు, వర్ధంతి, జయంతి, లీగల్ నోటీసులు మరియు ఇతర ప్రకటనల కొరకు ఈ దిగువ తెలిపిన నెంబర్లపై సంప్రదించగలరు.
ప్రకటనల విభాగం సెల్: 80966 77655
వికారాబాద్/పరిగి/శంకర్‌పల్లి : 80966 77665
తాండూర్/కొడంగల్ : 80966 77668
ఇబ్రహీంపట్నం/మహేశ్వరం : 80966 77962